# Sakshi

## Smart Hackddan start

**Date: 10/07/2015 | Edition: Hyderabad | Page: 11 | Source: Bureau | Clip size (cm): W: 10 H: 13**

**Clip: 1 of 1**


# 'స్మార్ట్' హ్యాకథాన్ స్టార్ట్..

రాయదుర్గం: దేశంలో బెస్ట్ స్మార్ట్ సిటీల రూపకల్పనకు అనుసరించాల్సిన సాంకేతిక నైపుణ్యాలపై గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీలో గురువారం మేధోమథనం ప్రారంభమైంది. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) ఆధ్వర్యంలో మూడు రోజులపాటు సాగే హ్యాకథాన్, హ్యాకర్స్ సమ్మిట్ జరగనుంది. ప్రస్తుతం ఉన్న నగరాలను స్మార్ట్ సిటీలుగా మార్చేందుకు అవసరమైన తొమ్మిది అంశాలపై విద్యార్థులు, ఐటీ ఉద్యోగులతో కూడిన 150 బృందాలు నూతన ఆవిష్కరణలు రూపొందించాలి. వీటిని ఐదుగురు సభ్యుల జ్యూరీ బృందం శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించి ఉత్తమమైన ఆవిష్కరణలను ఎంపిక చేస్తారు. కాగా, అమెరికా ఎంఐటీ మీడియా ల్యాబ్ కెమెరా కల్చర్ రీసెర్చ్ గ్రూప్ హెడ్ ప్రొఫెసర్ రమేష్ రాస్కర్ మాట్లాడుతూ... యంత్ర పరిజ్ఞానంపై దృష్టి సారిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. హైదరాబాద్ నగరం ఐటీ హబ్‌గా మారుతున్న తరుణంలో నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు హైసియా ప్రోత్సాహం అందిస్తుందని అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రోగ్రెస్ సాఫ్ట్‌వేర్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ లోగనాథన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్‌వీ ప్రసాద్ ఐటీ ఇన్‌స్టిట్యూట్ డాక్టర్ వీరేంద్ర సాంగ్వాన్, హ్యాకమానియా టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు రెజత్ షాహి, ఐఎస్‌బీ ప్రతినిధి అరుణ, క్రాంతి,హైసియా మేనేజర్ నీరజ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ రమేష్ రాస్కర్